# 481 కేంద్రాల్లో 9,40,369 చీరలు

**జిల్లాలో నేటి నుంచి 13వ తేదీ వరకు**

**ఆడపడుచులకు 'బతుకమ్మ' చీరలు పంపిణీ**

**అందజేయనున్న ప్రజాప్రతినిధులు**

సిటీబ్యూరో/మేడ్చల్, అక్టోబర్ 3 (నమస్తే తెలంగాణ) : బతుకమ్మ పండుగ సందర్భంగా ఆడబిడ్డలకు ప్రభుత్వం అందించే బతుకమ్మ చీరల పంపిణీ బుధవారం నుంచి 13వ తేదీ వరకు జరుగనున్నది. ఈ మేరకు జీహెచ్ఎంసీ యూసీడీ విభాగం ఏర్పాట్లు పూర్తి చేసింది. హైదరాబాద్ జిల్లా వ్యాప్తంగా 481 కేంద్రాల్లో 9,40,369 చీరలను ప్రజాప్రతినిధులు పంపిణీ చేయనున్నారు. గోడౌన్ల నుంచి ఆయా సర్కిళ్లలో పంపిణీ చేయనున్న ప్రాంతాలకు ఈ చీరలను తరలిస్తున్నారు. ఈ మేరకు బతుకమ్మ చీరలను మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, స్థానిక కార్పొరేటర్లు పంపిణీ చేయనున్నారు. తెల్లరేషన్‌కార్డు ఉండి, 18 ఏండ్లు పూర్తయిన మహిళలకు వీటిని పంపిణీ చేయనున్నారు. నేతన్నలకు ఉపాధి కల్పించడంతో పాటు ఆడబిడ్డలకు కానుకగా ప్రభుత్వం ప్రతి ఏటా ఆకర్షణీయమైన రంగురంగుల బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న విషయం తెలిసిందే.



బోరబండ డివిజన్‌కు చెందిన మహిళలకు మంగళవారం బతుకమ్మ చీరలను అందజేస్తున్న ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్


**మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో 7,24,995 మంది లబ్ధిదారులు**

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని మేడ్చల్, మల్కాజిగిరి, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, ఉప్పల్ నియోజకవర్గాలకు చెందిన 7,24,995 మంది ఆడబిడ్డలకు బతుకమ్మ చీరలను బుధవారం నుంచి పంపిణీ చేయనున్నారు. బుధవారం మేడ్చల్‌లో మంత్రి మల్లారెడ్డి బతుకమ్మ చీరలను పంపిణీ చేయనున్నారు.

| సర్కిల్ | పంపిణీ కేంద్రాల సంఖ్య | లబ్ధిదారులు |
|---|---|---|
| మలక్‌పేట | 41 | 63,449 |
| సంతోష్‌నగర్ | 18 | 64,831 |
| చాంద్రాయణగుట్ట | 20 | 80446 |
| చార్మినార్ | 39 | 51293 |
| ఫలక్‌నుమా | 37 | 69347 |
| మెహిదీపట్నం | 24 | 68216 |
| కార్వాన్ | 38 | 68712 |
| గోషామహల్ | 35 | 56770 |
| ముషీరాబాద్ | 51 | 65646 |
| అంబర్‌పేట | 23 | 62450 |
| ఖైరతాబాద్ | 18 | 35378 |
| జూబ్లీహిల్స్ | 24 | 40230 |
| యూసుఫ్‌గూడ | 38 | 59872 |
| సికింద్రాబాద్ | 17 | 65972 |
| బేగంపేట | 27 | 39957 |
| కంటోన్మెంట్ బోర్డు | 31 | 47800 |
| | 481 | 9,40, 369 |

**నేడు పంపిణీ చేసే కేంద్రాలు**

| సర్కిల్ | పంపిణీ కేంద్రం | లబ్ధిదారులకు అందజేసే ఎమ్మెల్యే |
|---|---|---|
| ఫలక్‌నుమా | హుండా బజార్ ప్రభుత్వ పాఠశాల | మోజాంఖాన్ (బహదూర్‌పుర) |
| అంబర్‌పేట | ఏకే ప్లాజా, సీపీఎల్ రోడ్ | కాలేరు వెంకటేశ్ |
| యూసుఫ్‌గూడ | ఎర్రగడ్డ ఓల్డ్ సుల్తాన్‌నగర్, అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ | మాగంటి గోపీనాథ్ |
| | వెంగళ్‌రావునగర్, జవహర్‌నగర్ ఎస్సీ బాయ్స్ హాస్టల్ | మాగంటి గోపీనాథ్ |
| | యూసుఫ్‌గూడ, ప్రభుత్వ పాఠశాల | మాగంటి గోపీనాథ్ |
| సికింద్రాబాద్ | సీతాఫల్‌మండి, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం | పద్మారావు గౌడ్, డిప్యూటీ స్పీకర్ |



## మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా లబ్ధిదారులు

| ఏరియా | లబ్ధిదారులు |
|---|---|
| కీసర(మండలం) | 24,841 |
| మేడ్చల్(మండలం) | 29,587 |
| మూడుచింతలపల్లి(మండలం) | 9,162 |
| శామీర్‌పేట(మండలం) | 18,568 |
| జవహర్‌నగర్(కార్పొరేషన్) | 25,719 |
| దమ్మాయిగూడ(మున్సిపాలిటీ) | 5,226 |
| నాగారం(మున్సిపాలిటీ) | 7,686 |
| మేడ్చల్(మున్సిపాలిటీ) | 12,186 |
| తూంకుంట(మున్సిపాలిటీ) | 6,281 |
| అల్వాల్(సర్కిల్) | 33,550 |
| ఘట్‌కేసర్(మండలం) | 26,045 |
| మల్కాజిగిరి(సర్కిల్) | 53,782 |
| పోచారం(మున్సిపాలిటీ) | 6,484 |
| పీర్జాదిగూడ(కార్పొరేషన్) | 12, 286 |
| బోడుప్పల్(కార్పొరేషన్) | 13,153 |
| ఉప్పల్(సర్కిల్) | 56,158 |
| నాగోల్(సర్కిల్) | 20,358 |
| ఘట్‌కేసర్(మున్సిపాలిటీ) | 8,735 |
| కాప్రా(సర్కిల్) | 20,719 |
| నిజాంపేట(కార్పొరేషన్) | 10, 580 |
| గండిమైసమ్మ(మండలం) | 15, 007 |
| కొంపల్లి(మున్సిపాలిటీ) | 7,554 |
| గాజుల రామారం | 68, 964 |
| కూకట్‌పల్లి(సర్కిల్) | 74, 524 |
| మూసాపేట(సర్కిల్) | 78,881 |
| గుండ్లపోచంపల్లి | 4,184 |
| కుత్బుల్లాపూర్(సర్కిల్) | 74,775 |



సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తున్న గెల్వయ్య, దీపక్, రమేశ్ కుమార్ తదితరులు

## దళిత బాంధవుడు సీఎం కేసీఆర్

**దళిత సంఘాల నేతలు**

ఖైరతాబాద్, అక్టోబర్ 3 : కాంగ్రెస్ పాలనలో దళితులకు ఒరగబెట్టిందేమీ లేదు.. సీఎం కేసీఆర్ తొమ్మిదేండ్ల పాలనలో కూలీలుగా ఉన్న దళితులు యజమానులయ్యారని పలు దళిత సంఘాల నేతలు స్పష్టం చేశారు. రెండో విడత దళితబంధు అందజేయడాన్ని హర్షిస్తూ తెలంగాణ దళిత బంధు వెలుగు వేదిక ఆధ్వర్యంలో కృతజ్ఞతా సమావేశాన్ని మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు పులిజాల గెల్వయ్య మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నాయకత్వంలో దళితులందరూ అన్ని రంగాల్లో ముందుకుపోతున్నారన్నారు. ఏ రాష్ట్రంలోని లేని అద్భుతమైన పథకం దళితబంధు అని, ఈ పథకం వల్ల కూలీలుగా ఉన్న వారు సొంత పరిశ్రమలను ఏర్పాటు చేసుకొని పది మందికి ఉపాధి చూపిస్తున్నారన్నారు. రాష్ట్రంలోని దళిత వాడలకు సీఎం కేసీఆర్ నామకరణం చేసుకుంటామని చెప్పారు. రాబోవు ఎన్నికల్లో దళితులందరూ తెలంగాణ ప్రభుత్వం వెన్నంటి ఉంటారని తెలిపారు. సీఎం ప్రవేశపెట్టిన పథకాలను విమర్శించే నైతిక హక్కు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డికి లేదని, అతను చేసిన స్కాములు, భూ కబ్జాలు ప్రపంచానికి తెలుసున్నారు. మంత్రి కేటీఆర్ ప్రపంచ చిత్రపటంలోనే హైదరాబాద్‌ను ప్రత్యేక స్థానంలో నిలబెట్టారన్నారు. ఐటీ, రవాణా, పారిశ్రామిక రంగం అభివృద్ధి చెందడంలో ఆయన ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. అనంతరం సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నేతకాని మహర్ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ బి.దీపక్ కుమార్, మాదిగ రాజకీయ పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు బీఎన్ రమేశ్‌కుమార్, టీఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు ఇటుక రాజు, రావుల విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ట్యాబ్‌లు అందుకున్న విద్యార్థులతో సినీ నటుడు నాని, అడవి శేషు

## ట్యాబ్స్, ల్యాప్‌టాప్‌లను సద్వినియోగం చేసుకోవాలి

మాదాపూర్, అక్టోబర్ 3 : విద్యార్థులకు ట్యాబ్స్, ల్యాప్‌టాప్‌లను సినీ గాయకురాలు స్మిత అందజేసి దాతృత్వాన్ని చాటుకున్నారు. మాదాపూర్‌లోని ఎన్‌కన్వెన్షన్ సెంటర్‌లో మంగళవారం అలయ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్‌లను అందజేశారు. ముఖ్య అతిథులుగా సినీ నటులు నాని, అడవి శేషు హాజరయ్యారు. ఈ సందర్భంగా హీరో నాని మాట్లాడుతూ.. స్మితా మంచి పనులు చేయడంతోపాటు తన చుట్టు ఉన్న వారిని సైతం వాటిల్లో భాగస్వామ్యం చేయిస్తున్నారన్నారు. అనంతరం స్మిత మాట్లాడుతూ.. 2014లో తాము అలయ్ ఫౌండేషన్ సంస్థను స్థాపించి నిర్విరామంగా విద్యార్థులతోపాటు పలువురికి సేవలందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు తదితరులు ఉన్నారు.



## సమస్యలు పరిష్కరించాలని మంత్రికి వినతి

చిక్కడపల్లి, అక్టోబర్ 3 : హౌసింగ్ బోర్డు షాపుల సమస్యలు పరిష్కరించాలని బంగారు తెలంగాణ గృహకల్ప మార్కెట్ వేదిక గౌరవ అధ్యక్షుడు, ఎమ్మెల్యే ముఠా గోపాల్ మంగళవారం రోడ్లు, భవనాలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వేదిక అధ్యక్షుడు జనార్దన్‌గౌడ్ మాట్లాడుతూ.. హౌసింగ్ బోర్డు నిర్మించిన షాపులను రెగ్యులరైజేషన్ చేయాలని కోరామని, సానుకూలంగా స్పందించారని, సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ

**భారత జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత**



బతుకమ్మ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జాగృతి అధ్యక్షురాలు కవిత

హైదరాబాద్, అక్టోబర్ 3 (నమస్తే తెలంగాణ): తెలంగాణ సంస్కృతి, సంప్రదాయలకు బతుకమ్మ పండుగ ప్రతీక అని భారత జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు. ఈ నెల 21న యూకేలో నిర్వహించనున్న బతుకమ్మ సంబురాల పోస్టర్‌ను మంగళవారం హైదరాబాద్‌లోని తన స్వగృహంలో కవిత ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ప్రపంచమంతా విస్తరించడం సంతోషంగా ఉన్నదని చెప్పారు. సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం సాధించడంతోనే ఇవన్నీ సాధ్యమయ్యాయన్నారు. తెలంగాణ ఖ్యాతిని ప్రపంచమంతా వ్యాపింపజేయడంలో బతుకమ్మది కీలకపాత్ర అని తెలిపారు. ఏటా వివిధ దేశాల్లో బతుకమ్మ సంబురాలను అగంరంగ వైభవంగా నిర్వహిస్తున్న ఎన్నారైలకు కృతజ్ఞతలు తెలియజేశారు. బతుకమ్మ వేడుకలకు హాజరయ్యే మహిళలకు ఉచితంగా చేనేత చీరలను పంపిణీ చేయాలని నిర్ణయించిన భారత జాగృతి యూకే విభాగాన్ని అభినందించారు. కార్యక్రమంలో జాగృతి యూకే అధ్యక్షుడు బల్మూరి సుమన్, టీఎస్‌ఫుడ్స్ ఛైర్మన్, భారత జాగృతి వైస్ ప్రెసిడెంట్ రాజీవ్‌సాగర్, భారత జాగృతి జనరల్ సెక్రటరీ నవీన్ ఆచారి తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా అగ్నివీర్ల పాసింగ్ ఔట్ పరేడ్

హైదరాబాద్, అక్టోబర్ 3(నమస్తే తెలంగాణ): హైదరాబాద్, సికింద్రాబాద్ అర్టిలరీ సెంటర్ల నుంచి 31 వారాలపాటు కఠోర శిక్షణ పొందిన అగ్నివీర్ల పాసింగ్ ఔట్ పరేడ్ మంగళవారం ఘనంగా జరిగింది. పలానీ పరేడ్ గ్రౌండ్‌లో హైదరాబాద్ అర్టిలరీ సెంటర్ నుంచి శిక్షణ పొందిన అగ్నివీర్ల నుంచి మేజర్ జనరల్ రాకేశ్ మనోచా గౌరవ వందనం స్వీకరించారు. సికింద్రాబాద్‌లోని 1 ఈఎంఈ అర్టిలరీ సెంటర్ నుంచి శిక్షణ పొందిన అగ్నివీర్లు నిర్వహించిన పాసింగ్ ఔట్ పరేడ్‌కు 1 ఈఎంఈ సెంటర్ కమాండెంట్ బ్రిగేడియర్ జీ సురేశ్ ముఖ్యఅతిథిగా హాజరై గౌరవ వందనం స్వీకరించారు. ఈ సెంటర్ నుంచి మొత్తం 235 మంది అగ్నివీర్లు పాసింగ్ ఔట్ అయ్యారు. ఈ సందర్భంగా అగ్నివీర్ల కవాతు, ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యమాలకు అగ్నివీర్ల తల్లిదండ్రులు, బంధువులు, త్రివిధ దళాల సిబ్బంది హాజరయ్యారు.